# 15

# క్రొత్త నిబంధన

## (8:6-13)

"పాత నిబంధన" మరియు "క్రొత్త నిబంధన" – అనే పదాలు మనకు వాడుకలోనున్న పదాలే! పాత నిబంధన అనేది యూదుల కోసమని, క్రొత్త నిబంధన అనేది క్రైస్తవుల కోసమని మనలో చాలా మందికి తెలుసు.[1] అయితే, "వీలునామా" (నిబంధన) అనే పదంలో అద్భుతమైన విషయం ఉంది – వీటిని మనం పోగొట్టుకొనకూడదు. 8వ అధ్యాయం రెండో భాగంలో హెబ్రీ గ్రంథకర్త *క్రొత్త* నిబంధన, క్రొత్త శాసనం గురించి మాట్లాడుతున్నాడు.

### *క్రొత్త* నిబంధన

**ఇది ఒక నిబంధన**

మొదటిగా "నిబంధన" అనే పదమును చూద్దాము. "నిబంధన" అనే పదం NASBలో "నిబంధన"గా అనువదించబడగా KJVలో "ఒడంబడిక"గా అనువదించబడింది. ఈ రెండు పదాలు ఒకే గ్రీకు పదంనుండి అనువదించబడ్డాయి. దీనిని "నిబంధన" (covenant) అని అనువదించడమే సరైనది.[2] "పాత ఒడంబడిక" ("Old Testament") మరియు "క్రొత్త ఒడంబడిక" ("New Testament") అనే పదములకు బదులు "పాత నిబంధన" ("old covenant") మరియు "క్రొత్త నిబంధన" ("new covenant") (హెబ్రీయులకు 8:13; చూడు 8:8; 9:15; 12:24) లేదా "మొదటి నిబంధన" మరియు "రెండవ నిబంధన" అని వాడబడింది (8:7; చూడు 9:1, 15, 18).

ఈ నేపథ్యంలో "నిబంధనకు" వాడబడిన గ్రీకు పదం మామూలు "నిబంధన" (*suntheke*) కాదు. ఈ పదం *diatheke* సామాన్యంగా యిది వీలునామాను సూచిస్తుంది.[3] నిబంధన అనగానే, సహజంగా రెండు గుంపుల మధ్య జరిగే ఒప్పందములు గుర్తుకు వస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే క్రొత్త నిబంధన అనేది దేవుని చిత్తమునకు మనం అంగీకరించడం, దేవుడు మనలను ఆశీర్వదించడం. అయితే, సాధారణంగా, మనుష్యుల మధ్య జరిగే ఒప్పందం, ఒడంబడికలకు ముందు కొంత బేరం జరుగుతుంది కానీ, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలకు ఇటువంటిది జరుగలేదు. పాత నిబంధన విషయంలో దాని నియమ నిబంధనలకు ఇశ్రాయేలీయులు నియమించేదేది లేదు. అలాగే క్రొత్త నిబంధన విషయంలోనూ మనం దాని నియమ నిబంధనలకు మనం చేర్చేది యేదీ లేదు. ఇక్కడ క్రొత్త నిబంధన అనేది వీలునామావంటిది (చూడు 9:16, 17): వీలునామాలోని మేళ్ళులను పొందేవారు దాని నియమ నిబంధనలను అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు కానీ దానిని మార్చలేరు.

**ఇది క్రొత్తది**

తరువాతదిగా, క్రీస్తు నిబంధనకున్న *నూతనత్వమును* చూద్దాము. "క్రొత్త" (*kainos*) అంటే, "పాతదిగా చెప్పబడిన దానికంటే, రూపం లేదా లక్షణములో భిన్నమైనది లేదా నూతనమైనది."[4] క్రొత్త నిబంధన అనేది పాత నిబంధన యొక్క మార్పులు చేయబడిన (up-dated version కాదు) రూపంకాదు గాని, ఇది *క్రొత్త రకమైన* నిబంధన.

క్రొత్త నిబంధన అనేది దేవుని ప్రణాళికలోని ఒక భాగమని చూపించుటకు గ్రంథకర్త యిర్మీయా 31:31–34 వాక్యభాగమును ఉదహరిస్తున్నాడు. "**ప్రభువు** ఇట్లనెను – ఇదిగో ఒక కాలము వచ్చుచున్నది. అప్పటితో ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను నేను క్రొత్త నిబంధన చేయుదును" (8:8; చూడు యిర్మీయా 31:31). రాజైన సొలొమోను మరణం తరువాత ఇశ్రాయేలు రాజ్యం, ఇశ్రాయేలు మరియు యూదా అను రెండు భాగములుగా విడిపోయింది. యిర్మీయా చెప్పిన వాగ్దానం, ఇశ్రాయేలువారు చెరలోనికి వెళ్ళిన తరువాత వారిలో చోటుచేసుకునే మార్పు గురించి వివరిస్తుందని కొంతమంది భావిస్తున్నారు. ఈ భావన సరైనది కాకపోయినను, ఇది పాత నిబంధన సమయంలో నెరవేర లేదు. క్రీస్తు యొక్క నూతన నిబంధన విషయంలో ఇది సంపూర్తిగా నెరవేరిందని హెబ్రీ గ్రంథకర్త వ్యాఖ్యానిస్తున్నాడు.

## క్రొత్త నిబంధన యొక్క లక్షణాలు

క్రొత్త నిబంధన యొక్క ప్రాథమిక లక్షణం ఇది *శ్రేష్ఠమైనది* (7:22): ఇది ఎందుకు గొప్పదంటే, దీనికి గొప్ప మధ్యవర్తి ఉన్నాడు (8:6ఎ; చూడు గలతీయులకు 3:19), అలాగే ఇది శ్రేష్ఠమైన వాగ్దానములపై స్థాపించబడింది (8:6). కాబట్టి ఇది గొప్పది. మరియొక లక్షణం ఏమిటంటే ఇది *క్రొత్తది.* ఇంకా కొన్ని ప్రత్యేక లక్షణాలను మన వాక్య భాగం చూపిస్తుంది.

**లోపములేని నిబంధన**

మొదటి నిబంధనకు విరుద్ధంగా క్రొత్త నిబంధన లోపము లేనిది (8:7). ఇది ప్రజలను దేవునితో శాశ్వత సహవాసం కలిగియుండేలా చేస్తుంది. ఇందులో లోపములేవీ లేవు అంతేగాక మన లోపములను ఇది లేకుండా చేస్తుంది.

**ఆత్మీయ నిబంధన**

ఇది ఆత్మీయ ప్రజలతో (సంఘంతో) చేయబడిన ఆత్మీయ నిబంధన (చూడ 1 పేతురు 2:9, 10). యిర్మీయా ఈ మాటలను వ్రాస్తున్న సమయానికి ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు రాజ్యం అష్షూరీయుల చెరలోనికి కొనిపోబడింది. అలాగే దక్షిణ రాజ్యమైన యూదా రాజ్యం బబులోను చెరలోనికి కొనిపోబడుటకు ఎంతో సమయం పట్టలేదు. పరిశుద్ధాత్మచేత ప్రేరేపింపబడిన హెబ్రీ గ్రంథకర్త ఈ ప్రవచనం ప్రాథమికంగా చెరలోనున్న యూదా, ఇశ్రాయేలువారికి అన్వయించవు గాని, అబ్రాహాము యొక్క *ఆత్మీయ* సంతానమునకు అన్వయించబడుతాయి అని వ్రాస్తున్నాడు (చూడు గలతీయులకు 3:29), వారే క్రైస్తవులు.

**అంతరంగ నిబంధన**

ఇది అంతరంగిక నిబంధన (హెబ్రీయులకు 8:10). హృదయ సంబంధమైన మతము

యొక్క అవసరతను గురించి యిర్మీయా చెప్పాడు (చూడు యిర్మీయా 4:4, 14; 5:24; 24:7; 29:13). యోషీయా సంస్కరణ ఫలితంగా పాత నిబంధన యొక్క అనేక ఆచారాలు సంస్కరణ చేయబడ్డాయి. కాని ప్రజల హృదయాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. క్రొత్త నిబంధన హృదయంపై వ్రాయబడింది (చూడ 2 కొరింథీయులకు 3).

**వ్యక్తిగత నిబంధన**

ఇది వ్యక్తిగత నిబంధన. 8:10లో పేర్కొనబడిన వాగ్దానం నిర్గమకాండము 34:7లో ఇశ్రాయేలీయులకియ్యబడి యిర్మీయా 31:31-34లో పునరుత్తేజితం చేయబడిన వాగ్దానం. అయితే, వారి అవిధేయతనుబట్టి అది నెరవేర్చబడలేదు (హెబ్రీయులకు 8:9బి). కానీ క్రైస్తవ్యంలో ఇది పూర్తిగా నెరవేరింది (చూడు ప్రకటన 21:7). హెబ్రీయులకు 8:11లోని, "తెలుసుకొనుడి" అన్న మాటలో ఈ నిబంధన యొక్క వ్యక్తిగత స్వభావం చెప్పబడింది. " 'ప్రభువును తెలుసుకోవడం,' అంటే, ఆయనతో వ్యక్తిగత సంబంధం కలిగియుండడం."[5]

**తెలుసుకొనదగ్గ నిబంధన**

ఇది తెలుసుకొనదగ్గ నిబంధం (11 వ.). దేవుని ప్రజల ఆత్మీయ అవివేకం గురించి యిర్మీయా విసిగిపోయాడు (చూడు యిర్మీయా 3:15; 10:14; 51:17). క్రొత్త నిబంధనలో "చిన్నలు మొదలుకొని పెద్దల వరకు" అందరూ దేవున్ని తెలుసుకుంటారు. ఈ వాగ్దానం పాత నిబంధన విషయంలో నెరవేరలేదు. ఎందుకంటే, అక్కడ యూదా శిశువులు దేవునితో నిబంధనా సహవాసంలో అడుగిడుతున్నారు. జన్మ మరియు సున్నతి ద్వారా వారు బాలురుగా ఉండగానే వారు దేవుని ప్రజలైపోతున్నారు. కానీ వారు పెద్దయిన తరువాత దేవుని గురించి బోధింపబడి *తెలుసుకుంటున్నారు.* ఈ వాగ్దానం క్రైస్తవ్యంలో నెరవేరుతుంది. ఎందుకంటే, ఒక వ్యక్తి ఎదిగిన తరువాతనే, తాను దేవుని నిబంధన సంబంధమైన సహవాసంలో ప్రవేశించాలా వద్దా అని నిర్ణయించుకోగలడు. ఆ సహవాసంలో ప్రవేశింపక ముందే అతడు దేవుని గురించి బోధింపబడుతున్నాడు (చూడు మత్తయి 28:18-20; మార్కు 16:15, 16; యోహాను 1:12, 13; 6:44, 45).

**విమోచనా నిబంధన**

ఇది విమోచనా నిబంధన (హెబ్రీయులకు 8:12). పాత నిబంధన పాపక్షమాపణ గురించి చెప్తుంది కానీ, ఇది తాత్కాలిక ఏర్పాటుతో కూడిన క్షమాపణ (10:3, 4). ఇది పరిపూర్ణ అర్పణ నిమిత్త చూస్తుంది (చూడు 9:15). క్రొత్త నిబంధనలో మాత్రమే "వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకముచేసుకొనను" (10:17) అని దేవుడు చెప్తున్నాడు.

**నిలిచియుండే నిబంధన**

పాత నిబంధనతో పోల్చితే ఇది నిలిచియుండే నిబంధన (8:13). హెబ్రీ పత్రిక వ్రాయబడిన నాటినుండి చూస్తే, నిజానికి క్రొత్త నిబంధన పాత నిబంధన కంటే కాలం ప్రకారం పురాతనమైనది. ఇది ఎంతో కాలం నుండి వాడుకలో ఉంది కానీ ఇది ఇంకనూ క్రొత్తది. ప్రభువు వచ్చేంతవరకు ఇది ఎన్నటికైనా, నేటికి, రేపటికి, క్రొత్త నిబంధనే!

## మీకొరకైన నిబంధన

మత్తయి నుండి ప్రకటన గ్రంథం వరకు ఉన్న భాగాన్ని క్రొత్త నిబంధన అని వ్యవహరిస్తున్నాం. అయితే ఈ నిబంధన యొక్క నియమ నిబంధనలను అంగీకరించేంతవరకు, ఈ నిబంధనలో చేరేంతవరకు మనకు ఇది క్రొత్త నిబంధన కానేరదు. 2 కొరింథీయులకు 3లో పౌలు యొక్క మాటల ప్రకారం చెప్పాలంటే, ఇది కాగితంపై వ్రాసియున్నంత మాత్రాన అది నిబంధన కాదు. ఎప్పుడయితే అది హృదయంపై వ్రాయబడిందో అప్పుడే అది నిబంధన అవుతుంది (చూడు 3 వ.).

"నీవు క్రైస్తవుడవా?" అన్న ప్రశ్నతో సహజంగా ప్రసంగ పాఠాలు ముగింపబడతాయి. అయితే, "నీవు దేవునితో నిబంధన సహవాసంలో ఉన్నావా?" అన్న ప్రశ్నతో ఈ ప్రసంగ పాఠమును ముగిస్తున్నాను. దేవుడు నిన్ను దీవించాలని అనుకుంటున్నాడు. అయితే నీవు ఆయన నిబంధనను అంగీకరిస్తావా లేదా అన్నది నీపై ఆధారపడియుంది.

---

సూచనలు

[1]నేను బోధించిన వారి విషయంలో ఈ వ్యాఖ్య సత్యమైయుంది. మీ విద్యార్థులకు ఇది వర్తిస్తే వాడండి. [2]హెబ్రీయులకు 9:16, 17లో తప్ప మిగతా చోట్ల "నిబంధన" అను పదమును వాడవచ్చునని మా ఉపదేశకుడు Neil R. Lightfoot పేర్కొన్నాడు. [3]"వీలునామా ద్వారా ఆస్తిని మరొకరికి 'సంక్రమింపచేయడానికి' " ఈ పదమును వాడతారు (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 134). [4]Ibid., 430-31. [5]John Willis, *My Servants the Prophets,* vol. 3 (Abilene, Tex.: Biblical Research Press, 1972), 74.